విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com కర్నూలు, శనివారం 10, మే 2025

హంద్రీనీవా పనులను పరిశీలించిన ముఖ్యమంత్రి

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ నియోజకవర్గం, చాయాపురంలో హంద్రీనీవా సుజల స్రవంతి పనులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం పరిశీలించారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. హంద్రీనీవా పనులపై అధికారులు ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. కి.మీ మేర సాగుతున్న పనులను డ్రోన్ ద్వారా పరిశీలించారు. ప్రోగ్రామింగ్ ద్వారా రోజు ఎంతమేర పనులు చేశారో డ్రోన్ ద్వారా పర్యవేక్షించాలని సూచించారు. నాలుగు ఏజన్సీల ద్వారా పనులు జరుగుతున్నాయని ఈ సందర్భంగా అధికారులు సీఎంకు వివరించారు. ఇటీవల నాలుగుసార్లు వర్షాలు కురవడంతో పనులకు కొంతమేర ఆటంకం ఏర్పడిందని తెలుపగా ఇకపై వేగంగా పనులు సాగించాలని సీఎం సూచించారు. నిర్దేశిత కాలానికి ఎట్టిపరిస్థితుల్లో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, కలెక్టర్ వినోద్ కుమార్, హంద్రీనీవా సీఈ. నాగరాజు, ఎస్పీ రాజా స్వరూప్ కుమార్ పాల్గొన్నారు.

సీఎంకు ఘన స్వాగతం పలికిన మంత్రి పయ్యావుల కేశవ్

విశాలాంధ్ర-ఉరవకొండ : వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామంలో శుక్రవారం హంద్రీనీవా సుజల స్రవంతి (హెచ్ఎన్ఎస్ఎస్) కాలువ వెడల్పు పనులను పరిశీలించే కార్యక్రమంలో పాల్గొనేందుకు ఛాయాపురం హెలీప్యాడ్‌కు చేరుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పలువురు ఘన స్వాగతం పలికారు. వారిలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌తో పాటు ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్.రహర్, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ,కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, తాడిపత్రి ఎమ్మెల్యే అశ్మిత్‌రెడ్డి, తాడిపత్రి మున్సిపల్ చైర్ పర్సన్ జెసి ప్రభాకర్ రెడ్డి, ఆర్టీసీ రీజనల్ ఛైర్మన్ పూల నాగరాజు, తదితర జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

హంద్రీ నీవా పరుగులు పెట్టించండి

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం : హంద్రీ నీవా ద్వారా కుందుర్పి బ్రాంచి కెనాల్, భైరవనితిప్ప కెనాల్‌కి కృష్ణా జలాలు తీసుకెళ్లడానికి కాలువ పనులు పరుగులు పెట్టించాలని సీఎం చంద్రబాబుకి కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ఉరవకొండ వద్ద హంద్రీ నీవా కాలువ వెడల్పు పనులు పరిశీలించడానికి శుక్రవారం సీఎం చంద్రబాబు వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు సీఎం చంద్రబాబుకి నియోజకవర్గ ప్రజలు సమస్యలను వివరించారు.

జవాన్ మురళి నాయక్‌కు జోహార్లు

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళి

విశాలాంధ్ర -బ్యూరోఅనంతపురం: భారత్- పాకిస్తాన్ మధ్య జరుగుతున్న కాల్పులలో గురువారం దేశం కోసం పోరాడి వీర మరణం పొందిన వీర జవాన్ మురళి నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని అనంతపురం నగరంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల నుంచి టవర్ క్లాక్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు పి.నారాయణస్వామి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామిలు మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లా గోరంట్ల మండలం తల్లి తండా గ్రామానికి చెందిన రైతు బిడ్డ అయిన వీర జవాన్ దేశం కోసం ప్రాణాలర్పించి చరిత్రలో నిలిచిపోయారన్నారు. మురళి నాయక్ కుటుంబాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని డిమాండు చేశారు.కొన్ని రోజుల క్రితం పాకిస్తాన్ ఉగ్రవాదులు పర్యాటకులను మతం పేరు తెలుసుకొని దారుణంగా మట్టుబెట్టడం నీచాతి నీచమైన చర్యని తీవ్ర స్థాయిలో విమర్శించారు. ప్రస్తుతం జరుగుతున్న యుద్ధానికి రాజకీయాలు అతీతంగా భారతదేశంలోని ప్రజానికమంతా భారత దేశ సైన్యానికి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా సహాయ కార్యదర్శి చందు, నగర అధ్యక్షులు మంజునాథ్, కోశాధికారి నాని, సహాయ కార్యదర్శి సమీర్, నాయకులు ప్రభాస్, సబ్జాన్, తౌకిర్, మురళి, మెహదీ, వరుణ్, తరుణ్, సుఫియాన్, చరణ్, బాబ్జాన్, యశ్వంత్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

సూపర్ స్పెషాలిటీ క్యాన్సర్ ఆసుపత్రులకు బెడ్జెట్ కేటాయించాలి

సానుకూలంగా స్పందించిన సీఎం

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: 560పడకల సామర్థ్యంతో ఉన్న అనంతపురం సర్వజనాసుపత్రిని 12వందల పడకలకు పెంచాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కోరారు. శుక్రవారం హంద్రీనీవా కాలువ వెడల్పు పనులను పరిశీలిచేందుకు ముఖ్యమంత్రి ఉరవకొండ నియోజకవర్గం ఛాయాపురం హెలిప్యాడ్ వద్ద సహచర అనంతపురం ఎమ్మెల్యే ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించారు. సర్వజనాసుపత్రిలో గత కొన్ని రోజులుగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం సర్వజనాసుపత్రి కేవలం 560పడకల సామర్థ్యం మాత్రమే ఉందన్నారు. అయితే ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి వచ్చే రోగుల సంఖ్య క్రమంగా పెరుగుతోందన్నారు. ఇప్పటికే 2వేల నుంచి 2200 మంది ఔట్ పేషెంట్లు, 11వందల పేషెంట్లు వస్తున్నారన్నారు. ప్రస్తుతం ఉన్న బడ్జెట్ లో మందులు, సర్జికల్ పరికరాలు, ఆక్సిజన్ ఇతర వాటికే సరిపడటం లేదన్నారు. దీనికి తోడు 200పడకల సామర్థ్యం ఉన్న సూపర్ స్పెషాల్టీ ఆసుపత్రి, క్యాన్సర్ ఆసుపత్రుల నిర్వహణ భారం కూడా సర్వజనాసుపత్రిపై కూడా పడిందన్నారు. ఇటీవల ఆర్డీటీ ఆసుపత్రుల సేవలకు కూడా అంతరాయం ఏర్పడిందని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీని వలన ప్రభుత్వాసుపత్రిపై అదనపు భారం పడుతోందన్నారు. రోగుల సంఖ్య భారీగా పెరిగిందన్నారు. అందుకే జిల్లా ఆసుపత్రిని 1200పడకలకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. బడ్జెట్ కూడా పెంచాలని కోరారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు త్వరలోనే జిల్లా ప్రభుత్వాసుపత్రిని 1200పడకలకు విస్తరిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాదుకు హామీ ఇచ్చారు.

జవాన్ మురళి నాయక్ కుటుంబానికి రూ.20వేల సహాయం

విశాలాంధ్ర-గుంతకల్లు : యుద్ధం అనేది పేదలను కష్టాలలో, కన్నీళ్లలో ముంచుతుంది. ఎదిగొచ్చిన పిల్లల్ని చంపుకోవడం కన్నా దుఖం మరోటి వుండదు. బ్రతుకుదెరువు కోసం ప్రాణాల్ని బలిపెట్టుకోవడం కన్నా దైన్యం మరోటిలేదు అని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విద్యుత్ శాఖ వి యం రవిశంకర్ అన్నారు. సత్య సాయి జిల్లా, గోరంట్ల మండలం, కల్లి తాండా, శ్రీరామ్ నాయక్ కుమారుడు మురళి నాయక్ మన దేశం కోసం ప్రస్తుతం పాకిస్తాన్తో జరుగుతున్న యుద్ధంలో వీర మరణం చెందిన సందర్భంగా వారి కుటుంబానికి తండ్రి శ్రీరామ్ నాయక్ తల్లి జ్యోతిబాయ్‌ని ఓదార్చి రూ.20 వేలు అందించారు.

అమరవీరుడు మురళినాయక్‌కు సీపీఐ ఘన నివాళి

విశాలాంధ్ర-అనంతపురం : గురువారం రాత్రి భారత్ పాకిస్తాన్ మధ్య జరిగిన యుద్ధంలో దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళి నాయక్ చిత్రపటానికి శుక్రవారం స్థానిక టవర్ క్లాక్ వద్ద సిపిఐ జిల్లా కార్యదర్శి సి. జాఫర్, సిపిఐ కార్యదర్శి వర్గ సభ్యులు రాజారెడ్డి, శ్రీరాములు, నగర సహాయ కార్యదర్శి రమణయ్య, అలిపిర, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్, నగర కార్యదర్శి వికె కృష్ణుడు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం పుట్టగుండ్లపల్లి తండా శ్రీరామ్ నాయక్ కుమారుడైన మురళి నాయక్ అతి చిన్న వయసులోనే ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల్లో చురుగ్గా ఉంటూ ఆర్మీకి సెలెక్ట్ అవడం జరిగిందన్నారు. భారత్ పాక్ మధ్య యుద్ధంలో శత్రువులను తుద ముట్టించేందుకు అలుపెరుగ కుండా పోరాడి యుద్ధభూమిలో తుది శ్వాస విడిచాడని పేర్కొన్నారు. ఇటువంటి వీర జవాన్ భారతదేశంలో అనంత జిల్లాలో పుట్టినందుకు ఎంతగానో గర్వపడుతున్నామన్నారు. ఆయన ఆత్మ శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు. కుటుంబ సభ్యులకు జిల్లా సిపిఐ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. కార్యక్రమంలో తరిమెల రంగారెడ్డి, మాజీ సైనికులు, పాల్గొన్నారు.

మురళి నాయక్ మురళి నాయక్ స్థానిక శ్రీ వాణి పిజి డిగ్రీ కళాశాలలో 2019 నుంచి 22 వరకు బీకాం పూర్తి చేశాడని, బికాం చదువుతూనే ఎన్‌సిసి చురుకుగా పాల్గొనే వాడని జాఫర్ గుర్తు చేసుకున్నారు డిగ్రీ మూడో సంవత్సరంలోనే అతను ఆర్మీలో చేసి దేశం కోసం వీరుని మరణం పొందడం మనసు కనిచివేసింది అన్నారు.

జవాన్ మురళీ నాయక్ సెల్యూట్

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: అనంత రైతు బిడ్డ మురళీ నాయక్ వీర మరణం పొందిన భారత జవాన్ మురళి నాయక్‌కు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున ఘన నివాళలర్పించారు. మురళి నాయక్ దేశం కోసం వీరుని మరణం పొందడం మనసు కల చివేసిందని ఆ కుటుంబాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని మళు కార్జున కోరారు. యుద్ధంలో మురళి నాయక్ ప్రదర్శించిన ధైర్య సాహసాలకు సిపిఐ తరుపున సెల్యూట్ చేస్తున్నామన్నారు.

ఉత్తర కాశీయాత్రలో విషాదం..

-హెలికాప్టర్ ప్రమాదంలో అనంతపురం టిడిపి ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ సోదరి వేదవతి కుమారి మృతి

విశాలాంధ్ర-గుంతకల్లు : ఉత్తర కాశీ యాత్రలో ఘోర హెలికాప్టర్ ప్రమాదంలో అనంతపురం టిడిపి ఎంపీ అంబిక లక్ష్మీ నారాయణ సోదరి వేదవతి కుమారి(48) మృతి చెందగా ఆయన భావ ముష్టురు భాస్కర్ తీవ్ర గాయాలపాలయ్యారు హెలికాప్టర్‌లో ఏడుగురుస్తుండగా ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు. చికిత్స నిమిత్తం ఆయనను సమీపంలో ఎయిమ్స్ రిషికేష్ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు రిషికేష్‌లో హాస్పిటల్‌కు చేరుకున్నారు. ఇదిలా ఉండగా ఉత్తర భారతదేశం యాత్రల కోసం ముస్తూరు భాస్కర్ దంపతులు టూరిస్ట్ ప్యాకేజ్ ద్వారా ఈనెల 6న గుంతకల్ నుండి బెంగళూరుకు బయలుదేరి వెళ్లారు అక్కడ నుండి విమాన మార్గం ద్వారా టూర్‌కి వెళ్ళినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. 11న తేదీ గుంతకలకు రావాల్సి ఉండగా గురువారం ఉదయం ఈ ఘటన చోటు చేసుకుంది. ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ చివరి చెల్లెలు అయిన వేదవతి కుమారిని 1994 మార్చి 24న గుంతకల్ పట్టణానికి చెందిన ముస్తురు భాస్కర్‌కి ఇచ్చి వివాహం జరిపించారు వీరికి అభిషేక్, సాయి అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. భాస్కర్ ప్రైవేట్ ఫైనాన్స్ వ్యాపారంతో పాటు ప్రవేట్ ఆసుపత్రి, మద్యం షాపులను నిర్వహిస్తున్నారు.

ముస్తూరు వేదవతి కుమారి మరణం చాలా బాధాకరం

ఉత్తరాఖండ ఉత్తర కాశీలో పర్యటనకు వెళ్ళిన ముస్తూరు భాస్కర్ ఆయన భార్య వేదవతి కుమారి ప్రవేట్ హెలికాప్టర్లో డెహ్రాడూన్ నుండి హర్షల్‌కు వెళ్తూ హెలి కాప్టర్ కుప్పకూలి మృతి చెందడం బాధాకరమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ అన్నారు. ఈ ఘటనలో ముస్తూరు భాస్కర్ గాయపడగా అతని భార్య వేదావతి కుమారి అక్కడికక్కడే మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని సిపిఐ పార్టీ తరపున సంతాపం వ్యక్తం చేశారు అలాగే ముస్తూర్ భాస్కర్ ఆయురారోగ్యాలతో రావాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.

తాడిపత్రి నియోజకవర్గ సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర-తాడిపత్రి : నియోజకవర్గ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే జెసి. అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జెసి. ప్రభాకర్ రెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు వినతి పత్రం అందజేశారు. శుక్రవారం అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటన సందర్భంగా చాయాపురం గ్రామంలో హెలీపాడ్ వద్ద ఎమ్మెల్యే జెసి. అస్మిత్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును దుశ్శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నో సమస్యలు ఉన్నాయి. వాటిని పరిష్కరించడానికి నిధులు మంజూరు చేయాలని కోరారు.

జవాను ఆత్మకు శాంతి కలగాలి

విశాలాంధ్ర-అనంతపురం రూరల్: శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన జవాను మురళి నాయక్ యుద్ధభూమిలో ప్రాణాలు కోల్పోయిన వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని, జవాను పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనారిటీ విభాగం అధ్యక్షులు దాదాగాంధీ దేవుడిని ప్రార్థించారు. దేశం కోసం వీర మరణం పొందిన మురళి నాయక్ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలుగా అండగా ఉండాలని కోరారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

విశాలాంధ్ర-రాప్తాడు: గర్భవతులు ప్రతిరోజు నాణ్యమైన పౌష్టికాహారం తీసుకోవడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తవని వైద్యాధికారి డాక్టర్ శివకృష్ణ సూచించారు. శుక్రవారం ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని రాప్తాడు పి. హెచ్.సి లో నిర్వహించారు. సుమారు 80 మంది గర్భవతులకు బి.పి, షుగర్, హెచ్.బి, యూరిన్ పరీక్షలు నిర్వహించారు. క్రమం తప్పకుండా పౌష్టిక ఆహారం, ఐరన్ మాత్రలు తీసుకోవాలన్నారు.

దళిత రైతుల అభివృద్ధికి తోడ్పాటు

విశాలాంధ్ర-జెఎన్టియుఏ: అనంతపురం జిల్లా దళిత రైతుల అభివృద్ధికి శాస్త్రసాంకేతిక దిశనిర్దేశం చేసేందుకు అనంతపురం ఇంజనీరింగ్ కళాశాల ఆచార్యులు సి.శశిధర్ పరిశోధకుడిగా ఆచార్య ఎన్. చంద్రమోహన్ రెడ్డి, ఆచార్య బి.దిలీప్ కుమార్, డా జి. మమత సహ పరిశోధకులుగా ప్రాజెక్టును చేపట్టారు. గ్రామీణ దళితుల జీవనోపాధి మెరుగుదలకు శాస్త్రసాంకేతిక పరిష్కారాలను అందించడంలో సమాజంలో సమానత్వం, ఆత్మవిశ్వాసం పెంపొందించడమే ముఖ్య ఉద్దేశం అన్నారు. పరిశోధక బృందం వీసీ ఉపకులపతి ఆచార్య హెచ్.సుధర్శన్ రావు ను కలిసి పరిశోధక పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన అభినందించారు.

డాక్యుమెంట్ పోయినది

అనంతపురం జిల్లా ఆత్మకూరు మండలం సనప రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 176/1, 176/2... ప్లాట్ నెంబర్ 53 డాక్యుమెంట్ పోగొట్టుకుపోయినది. సదరు డాక్యుమెంట్ బాలగొండ నాగన్న S/O బోడ మల్లప్ప సనప గ్రామానికి చెందినది.

ఈ డాక్యుమెంట్ అలమూరు రోడ్డులో బైక్‌లో వెళ్తుండగా పోగొట్టుకు పోయినది. ఎవరికైనా దొరికినచో ఇవ్వగలరని మనవి.

ఫోన్ నంబర్ : 97040 35079

4వ మండల మహాసభలు జయప్రదం చేయండి..

విశాలాంధ్ర-గుంతకల్లు: మండలంలోని ధోనిముక్కల గ్రామంలో ఈనెల 11న మహాసభలను జయప్రదం చెయ్యాలని సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక బీ.టీ పకీరప్ప భవన్ సిపిఐ కార్యాలయంలో పత్రిక ప్రకటన విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ మండల కార్యదర్శి పి రాము రాయల్, మండల సహాయ కార్యదర్శి రామాంజనేయులు మాట్లాడుతూ ఈ మహాసభలు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ డి. జగదీష్, సిపిఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జాఫర్ , సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బి గోవింద్, సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, సహాయ కార్యదర్శి మహేష్, విచ్చేయనున్నారు. అదేవిధంగా నిరంతరం కార్మిక కర్షక రైతాంగ సమస్యలపై పోరాటం చేస్తూ సాగునీరు త్రాగునీరు కొరకు రాగులపాడు దగ్గర తూము ఏర్పాటు చేయాలని 2014 సంవత్సరం నుంచి నేటి వరకు సిపిఐ మండల పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తున్నాము అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు రాగులపాడు తూము కాలువ పనులకు శిలాఫలకాలికే పరిమితం అవుతున్నాయి. కానీ హంద్రీనీవా నీరు రావటం లేదు నీరు వస్తే రైతులు వలసలు ఆగిపోతాయి రైతులు ఆత్మహత్యలు తగ్గిపోతాయి పూర్తిగా రైతుల ఆదాయం రెట్టింపు అవుతుంది అని అన్నారు .చిన్న తరహా పరిశ్రమలు రావడానికి అవకాశాలు ఉంటాయి ఈ సమస్యల పైన ఈ మహాసభలో తీర్మానాలు చేసి నిర్ణయాలు తీసుకోబోతున్నాం అదేవిధంగా ఉపాధి హామీ పనులు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలాలు కొరకు గ్రామాల్లో మౌలిక వసతులు ఇటువంటి సమస్యలపై ఉద్యమించడానికి ఈ మహాసభల్లో నిర్ణయాలు తీసుకోబోతున్నామని, అందరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఈశ్వరయ్య, ఎన్.కొట్టాల శాఖ కార్యదర్శి ఉమర్ భాష, సయ్యద్ భాష పాల్గొన్నారు.

యువ కిశోరం జవాన్ మురళి నాయక్ మృతి తీరని లోటు

శ్రీవాణి విద్యా సంస్థలు దిగ్భ్రాంతి

విశాలాంధ్ర-అనంతపురం: అమరవీరుడు మురళి నాయక్ మృతికి శ్రీవాణి డిగ్రీ పీజీ కళాశాల సీఈఓ పి. సుధాకర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె. హెచ్. వనజమ్మ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ వై నాగరాణిలు శుక్రవారం దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిన్న రాత్రి పాకిస్తాన్ భారత్ మధ్య జరిగిన యుద్ధంలో దేశం కోసం వీరమరణం పొందిన సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం పుట్టగుండ్లపల్లి తండా శ్రీరాం నాయక్ కుమారుడు మురళి నాయక్ మన దేశం కోసం వీరమరణం పొందారన్నారు. ఎం.మురళి నాయక్ 2019 -2022 విద్యా సంవత్సరాలలో బీకాం శ్రీ వాణి కళాశాలలో పూర్తి చేశాడని, ఈ మూడేళ్ల వ్యవధిలో యన్‌సిసి కార్యక్రమాలలో చురుకుగా ఉంటూ, స్పోర్ట్స్ లో కూడా చాలా బహుమతులు గెల్చుకోవడం జరిగిందన్నారు. డిగ్రీ మూడవ సంవత్సరంలో ఆర్మీలో స్థానాన్ని సంపాదించి అతని తల్లిదండ్రులతో పాటు కాలేజీ ఉపాధ్యాయులు తోటి విద్యార్థులను ఆశ్చర్య పరిచాడని పేర్కొన్నారు. కానీ దురదృష్టవశాత్తు నిన్న రాత్రి ఘటనలో తెలుగు జవాన్ మురళి నాయక్ మరణించడం చాలా బాధాకరం అని, ఇటువంటి యువ కిశోరంను కోల్పోవటం భరత మాతకు తీరని లోటని అన్నారు. కళాశాల అతని మృతి పట్ల తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. అతని వీరమరణం పట్ల అధ్యాపకులు ఏ.సుధీర్ రెడ్డి, ఎన్‌సిసి కోఆర్డినేటర్లు రామస్వామి నాయక్, నర్మదా, సి. ముత్యాలప్ప, కొండన్న, నర్సా నాయుడు, స్వర్ణలత, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు అతనికి అతని కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ చొరవతో రూ.12 లక్షలు మంజూరు

విశాలాంధ్ర-గార్లదిన్నె: మండలంలోని, ఎర్రగుంట్ల గ్రామంలో కుటుంబ కలహాలతో మనస్థాపం చెంది కుటుంబ సభ్యులు ఆత్మహత్యకు పాల్పడగా కుటుంబంలోని తల్లి,కొడుకు మరణించగా కూతురు ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఈ విషయంపై ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ప్రత్యేక చొరవ తీసుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వినతి చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెంటనే స్పందించి సీఎంఆర్ఎఫ్ క్రింద రూ. 12 లక్షల రూపాయలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. మంజూరైన సహాయ నిధి తన చదువుకు ఇతర వైద్య ఖర్చులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ యువతి కృతజ్ఞతలు తెలిపారు.

అర్హులందరికీ ప్రతి ఒక్కరికీ రేషన్ బియ్యం అందజేయాలి..



విశాలాంధ్ర-నార్పల : మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నడిమి దొడ్డి గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ బియ్యం అందజేయాలని సీపీఐ నాయకులు శుక్రవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి సాకే గంగాధర్ మాట్లాడుతూ మండల పరిధిలోని నడిమిదొడ్డి గ్రామంలో 650 రేషన్ కార్డులు ఉండగా కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి టీడీపీ డీలరును నియమించకపోవడంతో ప్రభుత్వ అధికారులు వీఆర్వో చేతుల మీద స్టోర్ బియ్యం ప్రజలకు 650 రేషన్ కార్డు లకు గాను 250 నుంచి 300 కార్డులకే స్టోర్ బియ్యం అందజేస్తున్నారు. వీటిపై సిపిఐ ఆధ్వర్యంలో అనేకసార్లు సీఎస్‌డికి అర్జీల రూపంలో సక్రమంగా రేషన్ బియ్యం అందజేయాలని కోరినా స్పందన లేదని మండిపడ్డారు. అనంతరం డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస మూర్తి వినతిపత్రం అందజేశారు. సమస్య వెంటనే పరిష్కరించకపోతే తహసిల్దార్ కార్యాలయం వద్ద పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు నాగరాజు, సుధాకర్, వ్యకాసం మండల కార్యదర్శి పెద్ద పెద్దయ్య, నారాయణప్ప, నాగిరెడ్డి, నరేందర్ రెడ్డి, నాగమణి, సురేష్, ఎర్రినాగప్ప, రమేష్, నాగిరెడ్డి, చంద్ర, లక్ష్మక్క, నాగలక్ష్మి, ఈశ్వరమ్మ మరియు నడిమిదొడ్డి పాల్గొన్నారు.

ఆర్టీటీ కోసం పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలి..

విశాలాంధ్ర-శింగనమల : ఆర్టీటీ అడ్డంకులు తొలగి పోవాలంటే ప్రజల భాగ స్వామ్యంతో పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని వైసీపీ శింగనమల నియోజకవర్గం ఇన్చార్జ్ మాజీ మంత్రి సాకే శైలజా నాథ్ అన్నారు. ఆర్టీటీకి విదేశాల నుండి వస్తున్న నిధులను ఆపడాన్ని వ్యతిరేకిస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు అఖిలపక్ష కమిటీ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఐదో రోజుకు చేరుకున్నాయి. దీక్షలకు బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు అంజి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్ హాజరైనారు. ఆర్టీటీ గొప్ప లక్ష్యంతో ఏర్పడిందని సేవా, సహాయ దృక్పథంలో అనేకమంది ఉన్నత స్థానాలకు చేరుకున్నారన్నారు. ముఖ్యంగా విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తూ పేదలను ఆదుకోవడంలో గొప్పగా కృషిచేసిన ఆర్టీటీ వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్‌ను ఎప్పటికీ మర్చిపోలేమన్నారు. కేంద్ర ప్రభుత్వం విదేశీ నిధులను ఆపకుండా చూడాలని ఎఫ్‌సిఆర్ఏ ను వెంటనే రెన్యువల్ అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా ఏర్పడితే పట్టణ,నగర ప్రాంతాల్లో కూడా తీసిపోకుండా అభివృద్ధి పరచడం గొప్ప విషయమన్నారు. ఆర్టీటీపై కేంద్ర ప్రభుత్వం ఆంక్షలు తొలగించేందుకు కూటమి ప్రభుత్వం ఒత్తిడి తేవాలని కోరారు

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 10, మే 2025

వీర జవాన్ మురళీ కుటుంబానికి అండగా ఉంటాం

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత జవాన్ తల్లిదండ్రులకు పరామర్శ
రూ.5 లక్షల చెక్కు అందజేత
వీర జవాన్ తల్లిదండ్రులను ఫోన్‌లో పరామర్శించిన సీఎం చంద్రబాబు

విశాలాంధ్ర-గోరంట్ల : ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా పాకిస్తాన్‌తో జరుగుతున్న యుద్ధంలో గోరంట్ల మండలం కల్లితాండ గ్రామానికి చెందిన వీర జవాన్ మురళీ నాయక్ వీర మరణం పొందడంపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.విచారం వ్యక్తంచేశారు. బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. గోరంట్ల మండల కేంద్రంలో మురళీ నాయక్ విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. మురళీ నాయక్ తల్లిదండ్రులను మంత్రి పరామర్శించారు. మురళీ నాయక్ తల్లిదండ్రులు శ్రీరాములు నాయక్, జ్యోతిభాయిని చూసి మంత్రి భావోద్వేగానికి గురై కంటతడిపెట్టారు. వారిని మంత్రి ఓదార్చారు. ప్రభుత్వంతో పాటు దేశమంతా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం విలేకరులతో మంత్రి మాట్లాడుతూ తమ ఏకైక బిడ్డ యుద్ధంలో వీర మరణం చెందడంతో మురళీ నాయక్ తల్లిదండ్రులు శ్రీరాములు నాయక్, జ్యోతిభాయి కడుపుకోత వర్ణనాతీతమన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన మురళీ నాయక్‌ను సూర్య చంద్రులు ఉన్నంత వరకూ గుర్తించుకుం టామన్నారు. సైనికులకు రాజకీయాలకతీతంటా అండగా ఉండాలని పిలుపునిచ్చారు.

విగ్రహం ఏర్పాటు చేస్తాం : ధర్మం కోసం జరుగుతున్న పోరాటంలో మురళీ నాయక్ ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని మంత్రి ఆవేదన వ్యక్తంచేశారు. బాధిత కుటుంబానికి తాను కూడా సొంతంగా రూ.5 లక్షలు చెక్కును అందజేసినట్లు తెలిపారు. గోరంట్ల మండలం ప్రధాన సర్కిల్‌లో ఆయన విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.

అంతకుముందు మురళీనాయక్ చిత్ర పటానికి మంత్రి సవిత నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖర్, పట్టణ కన్వీనర్ రఘునాథ్ రెడ్డి, బాలకృష్ణ చౌదరి, ఉత్తమ రెడ్డి, నరేష్ కుమార్, నిమ్మల శ్రీధర్, పచ్చ అశోక్ కుమార్, సుబ్బారెడ్డి, భాస్కర్ రెడ్డి, సర్పంచ్ సరోజ నాగే నాయక్, ఉత్తమ రెడ్డి, మాజీ సర్పంచ్ నరేష్ కుమార్,జనసేన సంతోష్, జిల్లా కార్యదర్శి వేణు గోపాల్ రాయల్, జయరామ్, మాజీ జడ్పీటీసీ చందమూరి గోపాల్ రెడ్డి,షణ్ముఖ నాయక్,కన్నారెడ్డి,రామచంద్ర రెడ్డి పాల్గొన్నారు.

మురళీ నాయక్ కుటుంబాన్ని ఫోన్‌లో పరామర్శించిన సిఎం : దేశ రక్షణలో మురళినాయక్ ప్రాణాలు కోల్పోవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మురళీనాయక్ తల్లిదండ్రులు జ్యోతిబాయి, శ్రీరామ్ నాయక్‌లతో ఫోన్‌లో మాట్లాడి పరామర్శించారు, మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించిన మురళీ త్యాగాన్ని దేశమంతా గుర్తుపెట్టుకుంటుందని ముఖ్యమంత్రి అన్నారు. 25 ఏళ్ల వయసులోనే దేశం కోసం అమరుడైన మురళీ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని సిఎం తెలిపారు.

జవాన్ వీర మరణం పొందడం బాధాకరం...

సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

విశాలాంధ్ర-పుట్టపర్తి: పాకిస్తాన్‌తో జరుగుతున్న యుద్ధంలో జవాన్ మురళి నాయక్ వీరమరణం పొందడం బాధాకరమని సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గోరంట్ల మండలం పుట్ట గుండ్లపల్లి తాండకు చెందిన మురళి నాయక్ దేశం కోసం వీరుని మరణం పొందడం మనసు కనిచివేసింది అన్నారు. పాకిస్తాన్ భారత్ మధ్య జరిగిన యుద్ధంలో దేశం కోసం వీరమరణం పొందిన మురళి నాయక్ సత్యసాయి జిల్లా వాసి కావడం అదృష్టమన్నారు. మురళి నాయక్ వీరమరణం తెలుగు ప్రజలకే గాక దేశ ప్రజలందరికీ స్ఫూర్తి దాయకమన్నారు. యుద్ధంలో మురళి నాయక్ ప్రదర్శించిన ధైర్య సాహసాలకు సెల్యూట్ చేస్తున్నామన్నారు. మురళి నాయక్ పవిత్ర ఆత్మకు శాంతిచేకూరాలని ఆకాంక్షించారు. వారి కుటుంబానికి సిపిఐ తరపున ప్రగాఢ సానుభూతి తెలిపారు.

పాకిస్తాన్‌తో యుద్ధంలో మురళీ నాయక్ ప్రాణాలు కోల్పోవడం బాధాకరం
కలెక్టర్ టీఎస్ చేతన్

విశాలాంధ్ర బ్యూరో- శ్రీ సత్యసాయి: సరిహద్దుల్లో మురళీ నాయిక్ ప్రదర్శించిన ధైర్య సాహసాలు దేశానికే కాక రాష్ట్ర ప్రజలందరికీ స్ఫూర్తిదాయకం అని కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో వీరజవాన్ మురళీ నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డీఆర్‌ఓ విజయసారది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశ రక్షణలో భాగంగా జరిగిన పోరాటంలో రాష్ట్రానికి చెందిన వీరజవాన్ మురళీ నాయక్ వీరమరణం పొందారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని మురళీ నాయిక్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.దేశం కోసం తన ప్రాణాలను అర్పించిన యువ జవాను మురళీ నాయక్ పేరు చరిత్రపుటల్లో చిరస్మరణీయంగా నిలిచిపోతుంది.

దేశ రక్షణలో ఆయన చూపిన ధైర్యసాహసాలు, పోరాట పటిమకు యావత్ దేశం గర్విస్తోందని తెలిపారు. కొంత సమయం మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి పుట్టపర్తి విమానాశ్రమంలో ఘన స్వాగతం

విశాలాంధ్ర బ్యూరో- విశాలాంధ్ర : జిల్లాలో ఒక్కరోజు పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం విజయవాడ గన్నవరం విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో బయలుదేరి శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడ అధికారులు అనధికారులు ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు. ఘన స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు సవితమ్మ, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్, మంత్రివర్యులు టీజీ భరత్, హిందూపురం ఎంపీ పార్థసారథి, స్థానిక ఎమ్మెల్యేలు పుట్టపర్తి పల్లె సింధూర రెడ్డి, మడకశిర ఎమ్మెస్ రాజు, కదిరి కందికుంట వెంకటప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ గుండుమల్ల తిప్పే స్వామి, మాజీ ఎమ్మెల్యే పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప, హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి రమేష్ బాబు, జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఎస్పీ వి రత్న, ఆర్డీవో సువర్ణ, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు అంజనప్ప పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక హెలికాప్టర్ అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం లో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటారు.

తాగునీటి కోసం ఖాళీ బిందెలతో మహిళల ఆందోళన

విశాలాంధ్ర-గుడిబండ : మండల పరిధిలోని రాళ్లపల్లి గ్రామంలో గత ఆరు నెలలుగా తాగునీరు సక్రమంగా అందకపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వ్యవసాయ బోరుబావి నుండి తాగునీటి తెచ్చుకొని దాహం తీర్చుకుంటున్నామని కాలనీవాసులు శుక్రవారం రాళ్లపల్లిలోని గ్రామ సచివాలయం ఎదుట మహిళలు ఖాళీ బిందెలతో 2 గంటల పాటు ధర్నా నిర్వహించారు. ఆరు నెలలుగా తాగునీరు సక్రమంగా అందడం లేదని. తాగునీటిని కాలనీకి సక్రమంగా సరఫరా చేయమని సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు. అసలే వేసవి కాలం కావడంతో చాలా అవస్థలు పడుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు.. ండు గంటల పాటు సచివాలయం మీదట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు చివరకు పంచాయతీ కార్యదర్శి పరిపూర్ణాచారి సంబంధిత ఆర్డబ్ల్యూఎస్ అధికారి హరీష్ తో మాట్లాడి రెండు మూడు రోజుల్లో లోపల ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

పాకిస్తాన్ దాడుల్లో మృతి చెందిన వారికి నివాళులు

విశాలాంధ్ర-ధర్మవరం : ఇటీవల కాశ్మీర్లోని భారతీయులపై పాకిస్తాన్ దాడుల్లో పదుల సంఖ్యలో మృతి చెందడం చాలా బాధాకరమని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ కౌన్సిలర్లు గజ్జల శివ, పెనుజూరు నాగరాజు, జిలాన్ భాష తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇటువంటి ఉగ్రవాద దాడులు మరోసారి భారతదేశ పై జరగకుండా కేంద్ర ప్రభుత్వం గట్టి చర్యలు చేపట్టాలని ప్రధానమంత్రిని కోరారు. వీరులను మనం ఎవ్వరు కూడా మరవకుండా స్మరించుకోవాలని వారు తెలిపారు.

వీర జవాన్ మృతికి నివాళులు

విశాలాంధ్ర-ధర్మవరం: గోరంట్ల మండలానికి చెందిన మురళి నాయక్ భారతమాత సేవలో తన ప్రాణాలను అర్పించడం పట్ల ఆదర్శ సేవా సంఘం ఆదర్శ పార్కు అధ్యక్షులు కృష్ణమూర్తి, గౌరవాధ్యక్షులు చెన్నా సూర్య ప్రకాష్, కార్యదర్శి గుద్దిటినాగార్జున, మారుతి, నాగరాజు, రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగస్తులు పవన్ కుమార్, మోహన్ లు సంయుక్తంగా ఘనంగా నివాళులు తెలిపారు. భారతమాత సేవలో మురళి నాయక్ తన ప్రాణాలను అర్పించిన మహనీయుడు అని తెలిపారు. ఆయన ధైర్యం త్యాగం శాశ్వతంగా స్మరణీయమైనదని తెలిపారు. దేశ రక్షణ కోసం చేసిన సేవను దేశం ఎప్పటికీ మరువదని తెలిపారు. అనంతరం వారి కుటుంబానికి సంతాపాన్ని తెలిపారు. మురళి నాయక్ ఆత్మకు ఆ భగవంతుడు శాంతి చేకూర్చాలని వారు మౌనం వహించి, ప్రార్థన చేశారు.

ఘనంగా విగ్రహా ప్రాణ ప్రతిష్టాపన

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని పుట్టపర్తి రోడ్, సాయి నగర్‌లో వెలసిన సాయిబాబా ఆలయంలో జూన్ 5వ తేదీ గురువారం త్రిపుర సుందరీ సమేత చంద్రమౌలేశ్వర విగ్రహ ప్రతిష్ట, షిరిడి సాయిబాబాకు మహా కుంభాభిషేకం కార్యక్రమాలను జూన్ 3వ తేదీ నుండి జూన్ 5వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు షిరిడి సాయిబాబా సేవా సమితి కమిటీ నిర్వాహకులు తెలిపారు. పార్వతీ పరమేశ్వరుల విగ్రహ ప్రాణ ప్రతిష్టకు, ఆలయ నిర్మాణానికి మా కమిటీతో పాటు, దాతలు విరాళాలు ఇచ్చి సహకరించినందుకు పేరుపేరునా వారు కృతజ్ఞతలు తెలియజేశారు. సాయిబాబా వారి విగ్రహ ప్రతిష్ట జరిగి 25 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా మహా కుంభాభిషేకం నిర్వహిస్తున్నట్లు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

అప్పస్వామి విగ్రహ ప్రతిష్ట వేడుక

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని అప్ప స్వామి నగర్ సంగమేశ్వరం రోడ్డు ధర్మవరం నందు వెలసిన అప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట వేడుకలు ఘనంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించుకున్నారు. అర్చకులు యంత్ర ప్రతిష్టాపన, బింబ ప్రతిష్ట హెూమాలు, కామధేను, దర్పణ దర్శనం మహా కుంభాభిషేకం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గురజాల అప్ప స్వామి గురు పరంపర మందిర దేవస్థానం ఆలయ కమిటీ, భక్తాదులు, పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయానికి రథం అందజేత

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కేశవ నగర్ లో ఈనెల 14వ తేదీన అయ్యప్ప స్వామి దేవాలయం ప్రారంభోత్సవం ఉంది. ఈ సందర్భంగా ఆలయానికి పట్టణంలోని ఓంకార్ సిల్క్స్‌కు చెందిన అయ్యప్ప భక్తులు రథం అందజేశారు. ఈ సందర్భంగా ఓంకార్ సిల్క్స్ అధినేతలు మాట్లాడుతూ మా పూర్వీకుల నుండి 30 సంవత్సరాలుగా అయ్యప్ప స్వామిని కొలుచుచున్నామని తెలిపారు. ధర్మవరం అయ్యప్ప దేవాలయం ప్రతిష్టించడం మాకు ఎంతో సంతోషాన్ని కలిగించిన సందర్భంలో తమ కుటుంబం తరఫున ఒక రథం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ రథంను బెంగళూరులో రెండు నెలలుగా తయారుచేసి, విడిభాగాలను ఇక్కడ వచ్చి అమర్చడం జరిగిందని తెలిపారు. ఆలయ నిర్మాణ వ్యవస్థాపకులు గురుస్వామి విజయ్ కుమార్, కీర్తిశేషులు కలవల నాగరాజు కుటుంబ సభ్యులు, బండ్లపల్లి వెంకట జయప్రకాష్ ఓంకార్ సిల్క్స్ ఆశీస్సులు అందజేశారు.

10వ తేదీ రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ పర్యటన

విశాలాంధ్ర-ధర్మవరం: ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్ ఈనెల 10వ తేదీ ధర్మవరంలో పర్యటిస్తున్నారని మంత్రి కార్యాలయం హరీష్ కుమార్ తెలిపారు. ఉదయం 6:30 నిమిషాల నుండి ఉదయం 8 గంటల వరకు ధర్మవరంలోని మడుగు తేరు రథోత్సవం కార్యక్రమంలో పాల్గొంటారు.ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.మధ్యాహ్నం 3:00 గంటలకు దుర్గమ్మ సర్కిల్లో మజ్జిగ పంపిణీ కార్యక్రమం ప్రారంభించి, సాయంత్రం 5:00 గంటల వరకు రథోత్సవంలో పాల్గొంటారు. 11వ తేదీ ఆదివారం ఉదయం 10:30లకు బత్తలపల్లి తాగునీటి సరఫరా ప్రారంభిస్తారు. ఉదయం 11:30 నిమిషాలకు మల్లినేనిపల్లిలోని మున్సిపల్ వాటర్ పంప్ హౌస్‌ను సందర్శిస్తారు. మధ్యాహ్నం 12:30లకు ధర్మవరం కేశవనగర్‌లో శ్రీ అయ్యప్పస్వామి ఆలయాన్ని సందర్శిస్తారు. మధ్యాహ్నం 1:00 గంటకు ఇంద్రమ్మ కాలనీలో రోడ్లు, డ్రైయిన్లు, మున్సిపల్ ఓపెన్ సైట్లకు ఫెన్సింగ్, బటర్‌ఫ్లై ఫోటో షూట్ పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 3:45లకు పోతుకుంటలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్‌ఓ ప్లాంట్‌ను ప్రారంభిస్తారు, కొత్తగా నిర్మించనున్న పార్క్ కోసం ఏర్పాటుచేసిన భూమి పూజలో పాల్గొంటారని తెలిపారు.

క్రమశిక్షణతో కూడిన విద్య.. మంచి భవిష్యత్తుకు పునాది

విశాలాంధ్ర-ధర్మవరం: క్రమశిక్షణతో కూడిన విద్య మంచి భవిష్యత్తుకు పునాది అవుతుందని శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు లక్ష్మీపతి, రిటైర్డ్ టీచర్ జయసింహ, రాఘవేంద్ర తెలిపారు. పట్టణంలోని చెన్నకేశవ స్వామి దేవాలయంలో శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల వేడుకల్లో సందర్భంగా గాయత్రి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్, నాట్య ప్రదర్శనలో గిన్నిస్ బుక్ రికార్డు సాధించిన విద్యార్థులను అభినందన సభ ఏర్పాటు చేశారు. పట్టణంలోని ఎస్బిఐ కాలనీలో టీచర్ కిషోర్ కుమార్తె ఎంబి భవ్య ఇంటర్మీడియట్ లో 928 మార్కులతో మంచి ప్రతిభ కనపరచడం జరిగింది. బ్రాహ్మణ వీధిలో శ్రీ లలితా నాట్య కళానికేతన్ వ్యవస్థాపకులు బాబు బాలాజీ కుమార్తె రామలాలిత్య హైదరాబాదులోని గచ్చిబౌలి స్టేడియం లో 4,000 మందితో సామూహిక నాట్య ప్రదర్శన చేసినందుకుగాను వారు గిన్నిస్ బుక్ రికార్డును కైవసం చేసుకున్నారు. భవ్య, రామ లాలిత్యను వేదిక యందు సత్కరిస్తూ జ్ఞాపికను గాయత్రి బ్రాహ్మణ సంఘం అందజేశారు. కార్యక్రమంలో ఏపీబిఎస్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మారుతీ రావు, ప్రసాద్, శివ, రామారావు, ప్రణవ సాయి స్కూల్ కిషోర్, నారాయణమూర్తి పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా నరసింహమూర్తి ఎన్నిక..

విశాలాంధ్ర - హిందూపురం : పుట్టపర్తి సిపిఐ కార్యాలయం లో ఏఐఎస్ఎఫ్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ నాయకులు వేమయ్య యాదవ్, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వలరాజు, నాసర్ జి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సమావేశంలో జిల్లా నూతన ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా నరసింహమూర్తిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నరసింహ మూర్తి మాట్లాడుతూ, నేను 2017 నుంచి ఏఐఎస్ఎఫ్ హిందూపురం కాలేజ్ కమిటీ కార్యదర్శిగాను, హిందూపురం పట్టణ కార్యదర్శిగాను, నియోజకవర్గ కార్యదర్శిగాను, జిల్లా ఉపాధ్యక్షునిగా జిల్లాలో ఎక్కడ విద్యార్థులకు సమస్యలు ఉన్న అక్కడ ముందుండి పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు చేశానన్నారు. భవిష్యత్తు ఏఐఎస్ఎఫ్ సంఘం బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు. తన జిల్లా అధ్యక్ష పదవికి ఎంపిక చేసి సహకరించిన రాష్ట్ర జిల్లా నాయకులుకు ధన్యవాదాలు తెలిపారు.

IN THE COURT OF THE PRNICPLE. JUNIOR CIVIL JUDGE, HINDUPUR

O.S. 73 /2020

Between :- V.Raghu Naik ... Plaintiff

And

D.Nagaraju and others .. Defendants

SUMMONS TO DEFENDANTS No. 1 to 10

To,

1. D.Nagaraju S/o Late.L.Venkataramanappa, aged 38 years, Business,
2. G.Shanthamma W/o Late. G.Adinarayana, aged 43 years, Business, D.No.4-20, Main road, Nandivaripalli, Sunnampalli, O.D.C. Mandal,
3. Laksmidevi W/o Kristappa, aged 56 years, House wife
4. D.Mahesh S/o Late.D.Papanna, aged 33 years, Business,No.3 and 4 are R/o P.Sadlapalli Village, Pulamathi Post, Lepakshi
5. G.Laksminarayana S/o Late. G. Venkatesh, aged 34 years, Cultivation
6. G.Ramesh S/o Late. G.Venkatesh, Hindu, aged 39 years, Cultivation, No.5 and 6 are R/o M.Beerepalli Village, Hindupur Mandal
7. Alivelamma W/o Late.G.Govindappa, aged 45 years, House wife
8. G.Maruthi S/o G.Govindappa, aged 40 years, Business,No.7 and 8 are R/o Door No.1-70-1, B.C.Colony, Beerepalli Village, Bandarlapalli, Anantapuramu District
9. Gonaguntla Rajeswari W/o Gonaguntla Jayaram Chowadary, aged 44 years, Door No.7-44, Arepeta, Madakasira Village & Mandal
10. Bheemineni Laksminarayana S/o Venkatshulu, aged 44 years, Business, Door No. 12-5-26, Ubbayappaveedhi, Kota, Hindupur Town

Sir/Madam,

Please take summons that the Plaintiff filed a suit against you and others for declaration of his right. You Defendants No.1 to 10 may attend the court on 17-06-2025 at 10.30 A.M. either in person or through an Advocate. If, you failed to do so, the matter will be decided an ex parte.

(By order of the court)

K.NAGAPPA,
ADVOCATE FOR PLAINTIFF
HINDUPUR

వడ్డీ కట్టించుకుని పంట రుణాలు రెన్యువల్ చేయాలి..

విశాలాంధ్ర-తనకల్లు : వడ్డీ మాత్రమే కట్టించుకుని రైతు రుణాలు రెన్యువల్ చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లం మహదేవ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య గౌరవాధ్యక్షులు సూర్యనారాయణ రెడ్డితో పాటు మండల శాఖ నాయకులు కొక్కంటి క్రాస్‌లోని యూనియన్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసులురెడ్డికి వినతిపత్రం అందించారు. మండలం లో ఉన్న అన్ని బ్యాంకులు వడ్డీ మాత్రమే చెల్లించి రెన్యువల్ చేసుకుంటున్నారని ఈ బ్యాంకుల్లో కూడా ఆ వెసులుబాటు కల్పించాలని కోరారు. పంటకు గిట్టుబాటు ధర లేక అతివృష్టి అనావృష్టి వల్ల గత సంవత్సరాలుగా వ్యవసాయం అనే జూదంలో ఓడిపోతూ అష్టకష్టాల్లో ఉన్నారని జిల్లాలో ఉన్న అనేక బ్యాంకుల్లో సమస్య ఎదురైనప్పుడు యూనియన్ బ్యాంక్ రీజినల్ మేనేజర్ సరోజ్ ఠాకూర్‌తో మాట్లాడి పరిష్కరిం చామన్నారు. మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి సమాధానం ఇస్తూ మీ వినతినిపై అధికారులకు తెలిపి వడ్డీ కట్టించుకుని రెన్యువల్ చేసే ప్రక్రియ చేపడతామన్నారు. కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు చౌడప్ప యాదవ్ రైతు సంఘం మండల కార్యదర్శి ఇక్బాల్ సిపిఐ మండల కార్యదర్శిరెడ్డెప్ప కరిముల్లా రైతుల పాల్గొన్నారు.

13న హంద్రీ నీవా సాధన సదస్సును జయప్రదం చేద్దాం

విశాలాంధ్ర-కదిరి: పట్టణంలోని ఎన్‌జిఓ హెూమ్ లో 13న జరిగే హంద్రీనీవా సాధన సదస్సును జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లం మహాదేవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతంకాటమయ్య పేర్కొన్నారు.శుక్రవారం పట్టణంలో సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కరువు కోరల్లో చిక్కి నలుగుతున్న జిల్లాలో హంద్రీనీవా కాలువను 11వేల క్యూసెక్కుల సామర్థ్యంతో పూర్తి చేసి నిర్దేశిత ఆయకట్టుకు నీరు అందించి రైతులను అందుకోవాలని డిమాండ్ చేశారు. కరువు సీమకు కల్పతరువు లాంటి హంద్రీనీవాను పూర్తి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరి కాదన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 3 లక్షల 45 వేల ఎకరాలకు సాగునీరు అందించే ఉద్దేశంతో హంద్రీ నీవాను ప్రారంభించి 36 సంవత్సరాలు దాటు తున్న పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఇది కలగా మిగిలి పోయిందని తెలిపారు. 13న జరిగే హంద్రీనీవా సాధన సదస్సుకు రైతు సంఘాలు, రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, మేధావులు, హాజరై జయప్రదం చేయాలని కోరారు. సాధన సదస్సుకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్,సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ హాజరు కానున్నారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం గౌరవ అధ్యక్షులు సూర్యనారాయణ రెడ్డి, కౌలు రైతు సంఘ జిల్లా అధ్యక్షులు చౌడప్ప,సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్కే లియాకత్ అలీ, పవన్ కుమార్, రామయ్య పాల్గొన్నారు.

గాలి,వానకు నేలకొరిగిన 400 నిమ్మ చెట్లు

విశాలాంధ్ర-నంబులపూలకుంట : మండల పరిధిలోని కమ్మగుట్టపల్లి గ్రామంలో ఆసం గోపాల్ రెడ్డి కి చెందిన 400 నిమ్మ చెట్లు గురువారం నేలకొరిగాయి. పంట కోతకు వచ్చిన దశలో అకస్మాత్తుగా భీకర గాలి వాన రావడంతో సుమారు నాలుగు లక్షల రూపాయలు నష్టం వచ్చినట్లు రైతు తెలిపారు. ప్రభుత్వం ఆదుకుని తమకు న్యాయం జరిగేట్లు చూడాలని ఆవేదన వ్యక్తం చేశారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించండి ..

విశాలాంధ్ర-పెనుకొండ: ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పెనుకొండ నగర పంచాయతీ కార్యాలయంలో ఆర్ఐ దినేష్ కి కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, తదితర డిమాండ్ల పరిష్కారానికై మే 20వ తేదీ జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెతో పాటు స్థానిక డిమాండ్ల పరిష్కారానికై సమ్మె నోటీసు ఇచ్చారు. కార్మిక నాయకుడు బాబావలి మాట్లాడుతూ లేబర్ కోడ్స్ కార్మికుల హక్కులను హరిస్తున్నాయని, ఉద్యోగ భద్రత లేకుండా కార్మికులను బానిసలుగా మార్చి వేస్తాయని, వేతనాల కోసం బేరసారాలు ఆడే హక్కులను కార్మికులు కోల్పోతారని ఇంతటి ప్రమాదకరమైన లేబర్ కోర్సును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్స్ తో పాటు మన రాష్ట్రంలో ఆప్కాస్ రద్దుచేసి ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని విరమించి మున్సిపల్ పారిశుద్ధం ఇంజనీరింగ్ కార్మికులను పర్మిట్ చేయడంతో పాటు తదితర డిమాండ్లు నెరవేర్చాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నాగరాజు, మహబూబ్ బాషా, నరసింహ, ఆనంద్, మున్సిపల్ ఫెడరేషన్ వెంకటేష్, నరసింహ, నరసమ్మ, చలపతి, వెంకటేష్, జబ్బర్, లక్ష్మీదేవి, మనీ, అస్వర్థప్ప పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా శేషం మహేంద్ర ..

విశాలాంధ్ర-కదిరి: ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయినట్లు శేషం మహేంద్ర తెలిపారు. శేషం మహేంద్ర ఏఐఎస్ఎఫ్ కదిరి పట్టణ జూనియర్ కళాశాల కార్యదర్శిగా, నియోజకవర్గ కార్యదర్శిగా, జిల్లా ఉపాధ్యక్షులుగా, జిల్లా అధ్యక్షునిగా, బాధ్యతలు చేపట్టి జిల్లా ఏఐఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూ,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటానికి సన్నదం అవుతానని తెలిపారు. జిల్లాలో నూతన ప్రభుత్వ యూనివర్సిటీ, ఇంజినీరింగ్,మెడికల్ కళాశాలలు సాదించేందుకు పోరాటాలకు సన్నదం అవుతానన్నారు.తన ఎన్నికకు సహకరించిన ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి,సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ కు ఉద్యమాభివందనాలు తెలిపారు.

మెగా డీఎస్సీ పరీక్షలకు ఉచిత శిక్షణ

విశాలాంధ్ర-హిందూపురం : డీఎస్సీ పరీక్షల కోసం టెట్ (టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్) పరీక్షలు అర్హత సాధించిన జిల్లా వాసులకు ఆన్‌లైన్ ద్వారా త్వరలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నారు. బిసి ఈబిసి కేటగిరీలకు చెందిన అభ్యర్థుల నుండి, మెగా డి.యస్.సి. ఆన్-లైన్ ఉచిత శిక్షణ కొరకు టెట్ పరీక్షలో అర్హత సాధించిన మార్కుల పత్రము, నేటివిటీ పత్రము, కుల ధృవీకరణ పత్రము, ఆదాయ ధృవీకరణ పత్రం ఆధార్ కార్డు మరియు 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు జతపరచి జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ సాధికారిత అధికారి వారి కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని, ఇందుకు మే 15వ తేదీ ఆఖరి రోజుని అధికారిని ఎస్. నిర్మలా జ్యోతి ప్రకటన ద్వారా తెలియజేశారు.దరఖాస్తు పత్రాలను ఈ కార్యాలయము నుండి పొందవచ్చునని, మరిన్ని వివరాలకు నేరుగా కార్యాలయంలో గాని, ఫోన్ నెంబరు 9392141545లో సంప్రదించాలని కోరారు.

యుద్ధంలో మరణించిన జవానుకు నివాళులు

విశాలాంధ్ర-కొత్తచెరువు: పాకిస్తానుతో జరుగుతున్న యుద్ధంలో గోరంట్ల మండలం గడ్డం తండా పంచాయితీ లోనే కల్లి తండాకు చెందిన మురళి నాయక్, గురువారం రాత్రి జరిగిన దాడుల్లో ఈయన మృతి చెందారు. ఇందుకు నిరసనగా కొత్తచెరువు గ్రామ ప్రజలు నాలుగు రోడ్ల కూడలిలో జాతీయ జెండాలు పట్టుకొని భారీ ర్యాలీ నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశం కోసం ఆయన ప్రాణ త్యాగం చేశారని అతి చిన్న వయసులోనే వీరమరణం పొందారన్నారు. ఆయన కుటుంబాన్ని అన్ని విధాల ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో అమరా చంద్ర ,మాణిక్యంఇస్సాకు, నాయుడు, నాగేంద్ర, శేఖర్, సాయి, పాపన్న, మిస్త్రీ సాయి, చలపతి, రఫీ, వలిపి శ్రీనివాసులు, యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత సామూహిక వివాహాలకు పేర్లు నమోదు చేసుకోండి ..

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పావగడ రహదారిలో నిర్మించిన సాయి గీత కన్వెన్షన్ హాల్ ఈనెల 31వ తేదీన ప్రారంభించనున్న సాందర్భంగా ఉచిత సామూహిక వివాహాలు నిర్ణయించామని పెనుకొండ ఎంపీపీ గీత రామ్మోహన్ రెడ్డి తెలిపారు, ఈనెల 31 వ తారీఖున సాయి గీతా కన్వెన్షన్ హాల్ ప్రారంభోత్సవంలో ఒక 100 ఉచిత సామూహిక వివాహాలు చేయాలని నిర్ణయించామని కావున పెనుకొండ నియోజకవర్గంలో ఉన్న ఐదు మండలాల్లో ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు, పెళ్లి చేసుకోబోయే వారు అమ్మాయికి 18 సంవత్సరాలు పైబడి అబ్బాయికి 21 సంవత్సరాలు పైబడి వయసు కలిగి ఉండాలని వయసు నిర్ధారణ సర్టిఫికెట్లు తప్పనిసరి అని తెలిపారు, వధూవరులకు నూతన వస్త్రాలు మంగళసూత్రం, కాలిమెట్టలు పంపిణీ చేస్తామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారి ఫోటోలు ఆధార్ కార్డులు జిరాక్స్ 6వ తేదీ నుంచి ఈనెల 25వ తేదీ వరకు పెళ్లిళ్ల పేర్లు నమోదు చేసుకోవాలని పెనుకొండలోని సాయి గీతా టీవీఎస్ షోరూం నందు నమోదు చేసుకోవాలని తెలిపారు, రిజిస్ట్రేషన్ కొరకు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లను వెల్లడించారు 9000090874, 9392668844, 97 04 826 808, నంబర్లను సంప్రదించి రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి శంకర్ నారాయణ మాట్లాడుతూ పెళ్లిలను విజయవంతంగా నిర్వహించడానికి కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. అనంతరం ఉచిత సామూహిక వ్యవహాల ప్రచారం కోసం నాలుగు ఫ్లెక్సీలతో కూడిన ఆటోలను ప్రారంభించారు. పిల్లలకు సంబంధించిన కరపత్రాలను గోడ పత్రికలను విడుదల చేశారు కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఉమర్ ఫరూక్, శివారెడ్డి, న్యాయవాది నాగరాజు, సర్పంచులు, ఎంపిటిసిలు, మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 10, మే 2025

ఇంజనీరింగ్ ఎక్సలెన్స్ మధ్య సాంకేతిక ఒప్పందం

విశాలాంధ్ర- పెనుకొండ: దేశంలో ప్రముఖ మాస్ ప్రీమియం కార్ల తయారీ సంస్థ అయిన కియా ఇండియా ఇంజనీరింగ్ నైపుణ్యాన్ని పెంపొందించడం, పరిశోధన ఆధారిత ఆవిష్కరణలను ప్రోత్సహించడం మరియు ఆటోమోటివ్ మరియు ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ రంగాలలో భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న ప్రతిభను పెంపొందించడం అనే లక్ష్యంతో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, తిరుపతి తో ఒక ఎంఒయూ సంతకం చేసింది. ఈ భాగస్వామ్యంలో భాగంగా, కియా ఇండియా ఐఐటీ-తిరుపతిలో విద్యా మౌలిక సదుపాయాలు, సహయోగ పరిశోధన కార్యక్రమాలు మరియు విద్యార్థుల అభివృద్ధి ప్రయత్నాలకు మద్దతుగా ఐదు సంవత్సరాల వ్యవధిలో 2025-2029 రూ.35 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు అంగీకరించింది. ఈ భాగస్వామ్యం, అధునాతన తయారీ, ఎలక్ట్రిక్ మొబిలిటీ, మరియు సస్టైనబుల్ ఆటోమోటివ్ సాంకేతికతలలో ఐఐటీ-తిరుపతిని ప్రముఖ కేంద్రంగా అభివృద్ధి చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఒప్పందం ద్వారా రెండు వర్గాల మధ్య పరస్పర సహకారం కోసం సమగ్ర విధానాన్ని రూపొందించబడింది. ఇందులో ముఖ్యంగా విద్యార్థుల కోసం ఇంటర్న్‌షిప్ కార్యక్రమం మరియు ప్రీ-ప్లేస్‌మెంట్ ఆఫర్లు ప్రవేశపెట్టడం ద్వారా విద్యా రంగం మరియు పరిశ్రమ మధ్య అనుసంధానాన్ని మెరుగుపరచాలని ఉద్దేశం ఉంది. అలాగే, మెరిట్ మరియు ఆర్థిక అవసరాల ఆధారంగా అర్హత కలిగిన ఎంటెక్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు మరియు ఆర్థిక సహాయం అందించనున్నారు. తద్వారా అధునాతన విద్య అందుబాటులోకి రానుంది. ఈ ఒప్పందంలో ఒక ప్రధాన అంశం ఐఐటీ-తిరుపతిలో 'మేకర్స్ ల్యాబొరేటరీ' స్థాపన. ఇది విద్యార్థులు సాంకేతిక ఆవిష్కరణలు చేయగలిగే విధంగా, క్రాస్-డిసిప్లినరీ ప్రాజెక్టులకు అనుకూలంగా రూపొంది ఉంటుంది. ఇది విద్యార్థుల ఆవిష్కరణ సామర్థ్యాన్ని పెంపొందించడమే కాకుండా, ఆధునిక పరిశోధనల కేంద్రంగా సంస్థ ప్రఖ్యాతిని మరింత పెంచుతుంది. ఈ సందర్భంగా కియా ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సీఈఓ శ్రీ గ్వాంగ్గు లీ మాట్లాడుతూ: "ఈ ఒప్పందం కేవలం ఒక అవగాహన ఒప్పందం కాదు, ఇది భారతదేశంలో మొబిలిటీ ఇంజనీరింగ్ భవిష్యత్తు కోసం సార్వత్రిక దృష్టిని ప్రతిబింబిస్తుంది. విద్య, పరిశోధన, మరియు సహకార నూతన ఆవిష్కరణ శక్తిపై మేము విశ్వాసం కలిగి ఉన్నాము. ఐఐటీ-తిరుపతితో కలిసి పనిచేయడం ద్వారా, మేము నైపుణ్యం కలిగిన ఇంజనీర్లు మరియు సాంకేతిక నిపుణులను అభివృద్ధి చేయడమే కాక, సస్టైనబుల్ మొబిలిటీ ,ఒప్పందం ద్వారా ఐఐటీ-తిరుపతి మరియు కొరియాలోని ప్రసిద్ధ యూనివర్సిటీఈ ఒప్పందంపై ఐఐటీ-తిరుపతి డైరెక్టర్ ప్రొఫెసర్ కె. ఎన్. సత్యనారాయణ, "ఈ దూరదృష్టితో కూడిన భాగస్వామ్యంలో కియా ఇండియాతో చేతులు కలుపడం మాకు సంతోషాన్ని కలిగిస్తుంది. ఇది పరిశోధనలో అత్యుత్తమత సాధించాలన్న మాదృఢనిశ్చయాన్ని విద్య పరంగా మాత్రమే కాక, ఇది సస్టైనబుల్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ మరియు టెక్నాలజీ లీడర్షిప్ విషయంలో భారతదేశ లక్ష్యాలకు మేము సహకరించాలన్న సంకల్పానికి నిదర్శనం. మేము ప్రభావవంతమైన ఆవిష్కరణలు సృష్టిస్తూ, మా విద్యార్థులను భవిష్యత్తు మొబిలిటీని తీర్చిదిద్దేలా ప్రోత్సహిస్తాం." అని తెలిపారు.

రేషన్ కార్డు అప్లై చేయడానికి ఇబ్బందులు

సాంకేతిక సమస్యలను పరిష్కరించండి

విశాలాంధ్ర-పెనుకొండ: రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 7వ తేదీ నుండి రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అయితే పెనుకొండ నగర పంచాయతీ గ్రామ సచివాలయం1 నుండి 7 గ్రామ వార్డులలో రేషన్ కార్డు దరఖాస్తుల కోసం గ్రామ సచివాలయం వద్దకు ఆన్లైన్లో అప్లై చేయడానికి ప్రజలు వెళ్తే గ్రామ సచివాలయం లో ఆన్లైన్లో సాంకేతిక లోపం వల్ల ఆన్లైన్లో అప్లైకావడం లేదని సచివాలయం ఉద్యోగులు చెప్పడంతో నిరాశతో వెనక్కి తిరిగిన ప్రజలు ,కొన్ని గ్రామ సచివాలయంలో ప్రజలు పడి కాపులు కాస్తున్నారు. గ్రామ సచివాలయ ఉద్యోగులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పెనుకొండ మండల తాసిల్దార్ శ్రీధర్‌కి, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి సి.రమేష్, కృష్ణప్ప ,హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

గరుడోత్సవం, శేష, గజవాహనాలలో చెన్నకేశవుడు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ ఆలయం వారి బ్రహ్మోత్సవ వేడుకలు 6వ రోజు దాతలు, భక్తాదులు, ఆలయ ఈవో వెంకటేశులు, అడహక్ కమిటీ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకు న్నారు. ఈ సందర్భంగా ఉదయం ప్రత్యేక వాహనంలో గరుడోత్సవం, శేష వాహనం, గజవాహనములలో స్వామి వారు పట్టణ పురవీధుల్లో ఊరేగించారు. తొలుత అర్చకులు కోనేరాచార్యులు, మకరందబాబు,చక్రధర్‌లు వేదమంత్రాలు ,మంగళ వాయిద్యాలయం ప్రత్యేక అర్చనలు, పూజలు చక్కటి అలంకరణ గావించారు. వాహనానికి ఉభయ దాతలుగా వ్యవహరించిన వారి పేరిటన ప్రత్యేక పూజలను నిర్వహించారు. తదుపరి వారిని చైర్మన్ ఘనంగా శాలువాతో సత్కరించారు. తదుపరి పట్టణ పురవీధుల గుండా ప్రత్యేకమైన వాహనంలో స్వామివారు ప్రజల దర్శనార్థం ఊరేగించారు. అన్నమయ్య సేవా మండలి అధ్యక్షులు పోరాల్ల పుల్లయ్య వారి శిష్య బృందం ఆలపించిన అన్నమాచార్య సంకీర్తనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉభయ దాతలతో పాటు పట్టణ పుర ప్రముఖులు, ఆలయ సిబ్బంది రామశాస్త్రి, మల్లికార్జున, భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అప్గ్రేడ్ పోస్టుల మంజూరు పట్ల హర్షం

విశాలాంధ్ర-ధర్మవరం: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యుటిఎఫ్) రాష్ట్ర శాఖ నిరంతర ప్రాతినిధ్యాలు, కృషి వల్ల నేడు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపల్ హై స్కూల్స్ లో సుమారు 1800 పోస్టులు హై స్కూల్ హెడ్ మాస్టర్స్, స్కూల్ అసిస్టెంట్స్ గా అప్గ్రేడ్ చేయడం జరిగిందని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్ర రెడ్డి పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలోని యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో ధర్మవరం మున్సిపల్ ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి, వారందరితో కలిసి కేక్ కట్ చేసి హర్షం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా నాయకులు రామకృష్ణ నాయక్, జిల్లా మునిసిపల్ సబ్ కమిటీ కన్వీనర్ బిల్లె రామాంజినేయులు, స్థానికనాయకులు ఆంజనేయులు, లక్ష్మయ్య, అమర్ నారాయణరెడ్డి, సాయి గణేష్, రామాంజనేయులు, ఆదిశేషూ, హరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఆధ్వర్యంలో గర్భిణీలకు అన్నదానం

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని గుట్టూరు కేంద్రంలో ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రికి వైద్య పరీక్షల నిమిత్తం కోసం విచ్చేసిన గర్భిణీ స్త్రీలకు గత 3 సంవత్సరాలు పౌష్టికాహారము మరియు ఉచిత అన్నదాన కార్యక్రమం చేస్తున్న రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది టీడీపీ నాయకులు మాజీ సర్పంచ్ సూర్యనారాయణ, శంకర్, రమేష్ ,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉజ్వల భవిష్యత్ కోసమే కిశోరి వికాసం

విశాలాంధ్ర-బొమ్మనహాల్: యుక్త వయసులో ఉన్న బాలికలు, మహిళల ఉజ్వల భవిష్యత్తుకు 'కిశోరి వికాసం' కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ గీత అన్నారు. మండలంలోని కొళగనహళ్లి గ్రామంలో శుక్రవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో కిషోర్ బాలికలకు వేసవి సెలవుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి శిక్షణా తరగతులు జరుగుతున్నాయని తెలిపారు. కౌమార దశలో ఉన్న బాలికలకు కిశోర్ వికాసం గురించి వివరించారు. వారికి కావాల్సిన పౌష్టికాహారం గురించి తెలిపారు. కిశోర్ వికాసం ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. కౌమార దశలో బాలికలు అవసరాల గురించి తెలిపారు. గ్రామంలో బాలికలు హాజరయ్యారు. కౌమార దశ బాలికలకు, వ్యక్తిగత శుభ్రత పట్ల, రక్తహీనత పట్ల, బాలికల సంరక్షణ కోసం ప్రభుత్వం తీసుకువచ్చిన పోస్కో చట్టం పట్ల, లింగ వివక్ష పట్ల, విద్యా నైపుణ్యాల అభివద్ధి, ఉన్నత ఆలోచనలు కలిగి ఉండడం, బాల్య వివాహాల గురించి అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ విజయభారతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పెద్ద ఆంజనేయుడి విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర-రొద్దం: సత్యసాయి జిల్లా రొద్దం పంచాయతీ కందుకూరు పల్లి గ్రామంలో శుక్రవారం వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా పెద్ద ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు. మూడు రోజులుగా దేవాలయంలో హోమాలు అగ్నిగుండం గంగపూజ పాంచగవ్య పూజలు ప్రత్యేక పూజలు అభిషేకాలు వేద పండితులు నిర్వహించారు. గ్రామంలో మూడు రోజులగా భక్తుల సందడి వివిధ సాంస్కృతిక భజనలు కోలాటాలు తదిత కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం పూజా కార్యక్రమానికి హిందూపూర్ పార్లమెంట్ సభ్యులు బీకే పార్థసారథి పాల్గొని ఆంజనేయ స్వామి దర్శించుకుని పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వాదం పొంది స్వామి కృపను పొందారు వైకాపా అధ్యక్షులు మాజీ మంత్రి పెనుగొండ ఎమ్మెల్యే అభ్యర్థి ఉష శ్రీ చరణ్ పూజలో పాల్గొని వేదపండితులు ఆశీర్వాదం స్వీకరించి స్వామి దర్శించుకుని కృపను పొందారు. వీరికి ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. నాయకులు కార్యకర్తలు నాయకులు వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా ఆంజనేయుడి విగ్రహ ప్రతిష్టాపన

విశాలాంధ్ర-అమరాపురం: మండల పరిధిలోని నడలుడం గ్రామం నందు ఆంజనేయస్వామి నూతన దేవాలయం విగ్రహ పున ప్రతిష్టాపన మరియు శిఖర కలశ స్థాపన కార్యక్రమం శుక్రవారం వేద మంత్రోస్చ రణల మధ్య వైభవంగా జరిగింది. వేద పండితులు విశేష పూజల అనంతరం నూతన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం నూతన దేవాలయానికి శిఖర ప్రతిష్టాపన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి సేవలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విశేష పూజలు నిర్వహించారు. దేవాలయ నిర్మాణపు దాత చిత్రశేఖర్, శివరుద్రప్ప, సర్పంచ్ నాగవేణి జితేంద్ర, నాగేంద్రప్ప, నరసింహమూర్తి, విద్య సాగర్ ,నాగరాజు, శివకుమార్ బుజ్జి తదితరులు పాల్గొన్నారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నడలుడం, వలస, విరపసముద్రం తదితర గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆంజనేయ స్వామికి విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు నడలుడం వలస విరపసముద్రం గ్రామస్తులు పాల్గొన్నారు.

నేటి నుండి యల్లమ్మ తిరునాళ్ల మహోత్సవం

విశాలాంధ్ర-నంబులపూలకుంట: మండల కేంద్రంలో శ్రీ యల్లమ్మ తల్లి తిరునాళ్లను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. శనివారం అమ్మవారి వేషధారణతో యల్లమ్మ తల్లి ఊరేగింపుతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని మంగళవారం పట్టు కార్యక్రమంతో ముగుస్తాయని వారు తెలిపారు. ప్రతి సంవత్సరం గ్రామ ప్రజల సహకారంతో తిరునాళ్లను నిర్వహిస్తున్నామని తెలిపారు.

ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఎన్నికలు

విశాలాంధ్ర-గుత్తి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుత్తి తాలూకాలో ఆ సంఘ ఎన్నికలు ఈనెల10న నిర్వహించనున్నట్లు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు గోపికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నిర్వహణ అధికారిగా జిల్లా సహాధ్యక్షులు వేణుగోపాల్ సహాయ ఎన్నికల అధికారిగా జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి కె సీ నాగరాజును నియమించినట్లు పేర్కొన్నారు. ఈ ఎన్నికలు గుత్తి లోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సాయంకాలం 4 గంటలకు నిర్వహించే ఎన్నికలకు ఆసక్తిగల ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొనగలరని తెలిపారు.

యాడికిలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు డాక్టర్ పరమేశ్వర్ డాక్టర్ కీర్తి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వివిధ గ్రామాల నుంచి వచ్చిన గర్భవతులకు పరీక్షలు చేశారు అదేవిధంగా గర్భవతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పౌష్టిక ఆహారం యొక్క ఆవశ్యకత ,బర్త్ ప్లాన్ గురించి ఆరోగ్య విద్య అందించడం జరిగినది అనంతరం గర్భవతులకు సివిఆర్ డెవలప్మెంట్ సొసైటీ రాయల్ చెరువు దాతలు దా శివప్రసాద్ రెడ్డి ఏఐజి హాస్పిటల్ హైదరాబాద్ మరియు ప్రముఖ పారిశ్రామికవేత్త సివి రమణారెడ్డి సహకారంతో గర్భవతులకు భోజన వసతి కల్పించారు ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ జుబేదా సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడు ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు .దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

కిషోర్ బాలికల సమగ్రాభివృద్ధికి చర్యలు

విశాలాంధ్ర-గుంతకల్లు: వేసవి సెలవుల దృశ్య దశలవారీగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని ఐ సి డి ఎస్ సూపర్వైజర్ పుష్పవతి అన్నారు. శుక్రవారం స్థానిక గుంత మావి వీధి అంగన్వాడి కేంద్రంలో కిషోర్ వికాసం పునగా ఉత్పత్తి పై ఆమె మాట్లాడుతూ మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని అయిన ఎం నాగమణి ఆదేశాల మేరకు గుత్తి ప్రాజెక్ట్ సిడిపిఓ భారతి మేడం ఆదేశాల మేరకు గుంటకల్ గుంత బావి వీధి అంగన్వాడి కేంద్రంలో సెక్షన్ 3 కిషోర్ వికాసం పునరుత్పత్తి- బాల్య వివాహం వల్ల కలిగే నష్టాలు ప్రాజెక్ట్ ఐసిడిఎస్ సూపర్వైజర్. పుష్పవతి కిషోర్ బాలికలను ఉద్దేశించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంలో మండల స్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించారు. జిల్లా బాలల పరిరక్షణ సమితి నుండి రమాదేవి మాట్లాడుతూ వేసవి సెలవుల దృశ్య దశలవారీగా అవగాహన సదస్సులు నిర్వహించారు. మే రెండవ తేదీ నుంచి జూన్ 10వ తేదీ వరకు కిషోర్ బాలికలు వేసవి సెలవుల్లో నిర్వహించాల్సిన అవగాహన కార్యక్రమాలపై వివరిస్తూ బాల్యవివాహాలు, రుతుక్రమం, పరిశుభ్రత, బాలల హక్కులు, పోషణ ఆరోగ్యం లింగ సమానత్వం, విద్య ఆవశ్యకత, నైపుణ్యాభివృద్ధి ఉపాధి అవకాశాలు, తదితరాంశాలపై వివరించారు. కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ సమితి రమాదేవి ,మహిళ పోలీస్ సావిత్రి, అంగన్వాడి వర్కర్లు మహాలక్ష్మి , ఏఎన్ఎం మేరీ , పర్వీన్ బేగం, కిషోర్ బాలికలు, తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణ నూతన కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ భవనం ఎదుట నూతన గృహ నిర్మాణ శాఖ కార్యాలయాన్ని శుక్రవారం యాడికి టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రుద్రమ నాయుడు మాట్లాడుతూ నూతన గృహ నిర్మాణం కొరకు కార్యాలయానికి వచ్చే ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని హౌసింగ్ జేఈ లోకేష్ ను కోరారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ జేఈ లోకేష్, డాటా ఎంట్రీ ఆపరేటర్ రాజేశ్వరి, వర్క్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ రఫీ పట్టణ అధ్యక్షులు వెలిగండ్ల ఆదినారాయణ, ఐ టి డి పి అధ్యక్షులు నరసింహ చౌదరి,బీసీ అధ్యక్షులు తీరంపురం నీలకంఠ, గుండా నారాయణస్వామి, తెలుగు యువత నాయకుడు కోడూరు నీలకంఠారెడ్డి, హాజీ మస్తాన్, భాష, పెద్దయ్య రహంతుల్లా, వెంకటేష్, ఖాదర్ వలీ, హౌసింగ్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీడీపీవో కుర్చీ ఖాళీ

విశాలాంధ్ర-కణేకల్లు: కనేకల్ బొమ్మనహాళ్ ఐసిడిఎస్ సిడిపిఓ కుర్చీ ఖాళీగా ఉండబట్టి 10 నెలల గడుస్తున్న నూతన సిడిపిఓను నియమించడంలో జిల్లా అధికారులు మీనమేషాలు లెక్కించుచుండడంతో మండలంలో ఆడిందే ఆట పాడిందే పాటగా తయారైంది. ఏ సెంటర్లో చూసిన మెనూ ప్రకారం పిల్లలకు గర్భిణీలకు అందించవలసిన పౌష్టిక ఆహారాన్ని సక్రమంగా అందించడం లేదని పలువురు బహిరంగగానే చర్చించుకుంటున్నారు. సూపర్వైజింగ్ చేయవలసిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంపై ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సిడిపిఓను నియమించి ప్రభుత్వం నుండి వస్తున్న పౌష్టికాహారాన్ని లబ్ధిదారులకు సక్రమంగా అందేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

చరిత్రకారుల సేవలు చిరస్మరణీయం..

విశాలాంధ్ర-గుత్తి : పట్టణంలో ఫుట్‌బాల్ గ్రౌండ్లో రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో శుక్రవారం అధ్యక్షులు అబూబాకర్, సంయుక్త కార్య దర్శి జెన్నే కుల్లాయిబాబు ఆధ్వర్యంలో గోపాల కృష్ణ గోఖలే జయంతి, దుర్గాబాయి దేశముఖ్ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాలకృష్ణ గోఖలే దుర్గాబాయి దేశముఖ్ చిత్ర పటాలకు అదనపు కార్య దర్శి జెన్నే కుల్లాయిబాబు పూల మాల వేసి నివాళులర్పించారు. అదనపు కార్య దర్శి జెన్నే కుల్లాయిబాబు మాట్లాడుతూ ఈమె తూర్పుగోదావరి జిల్లాకు చెందిన భారత స్వాతంత్ర్య సమర యోధురాలు, సంఘ సంస్కర్త, రచయిత్రి, న్యాయవాది.12 సంవత్సరాల వయసులో ఆంగ్ల విద్యపై పోరాటం ప్రారంభించారు. వీరు అనేక మహిళా సంస్థలు, సాంఘీక సంస్థలను ప్రారంభించి స్త్రీల అభ్యున్నతికి కృషి చేశారని అదనపు కార్య దర్శి జెన్నే కుల్లాయిబాబు తెలిపారు.గోపాలకృష్ణ గోఖలే స్వాతంత్ర్య సమర యోధుడు. సామాజిక సేవకుడు.భారత జాతీయ సీనియర్ నాయకుడు. 1885 సంవత్సరం నుంచి 1905 సంవత్సరం వరకు మితవాదులు ప్రాబల్యం భారత జాతీయ కాంగ్రెస్‌లో ప్రముఖ పాత్ర వహించారు.1902 నుంచి 1915లో మరణించే వరకు భారత శాసన మండలిలో సభ్యుడుగా ఉన్నాడని అదనపు కార్య దర్శి జెన్నే కుల్లాయిబాబు తెలిపారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ అబూబాకర్, ,షైక్షా వలి, నారాయణ రెడ్డి, వెంకటేష్, నారాయణ శెట్టి, మద్దులేటి, గోవిందప్ప తదితరులు పాల్గొన్నారు.

గర్భవతులకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండలం రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భవతులకు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం గర్భవతులతో సమావేశం నిర్వహించి అనేక ఆరోగ్య విషయాల గురించి అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఈ పోషకాహారం వ్యక్తిగత పరిశుభ్రత వేసవికాలంలో వడదెబ్బ నుండి రక్షణ బీపీ వలన వచ్చే అనర్థాలు తీసుకోవలసిన జాగ్రత్తలు మొదలైన అంశాలపై డాక్టర్లు వెంకటేష్ నాయక్ అవగాహన కల్పించారు. కొంతమంది గర్భిణులు గర్భస్థ లింగనిర్ధార పరీక్షలు చేయించుకొని గర్భంలో ఉన్నది ఆడ శిశువైతే భృణ హత్యలకు పాల్పడుతున్నరని ఇది చట్టరీత్యా నేరమని డాక్టర్లు వెంకటేష్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన గర్భిణి స్త్రీలకు రాకెట్ల గ్రామానికి చెందిన ముత్తలూరు హరికృష్ణ వారి తండ్రి దివంగత ముత్తలూరి విజయభాస్కర్ జ్ఞాపకార్థం గర్భిణి స్త్రీలకు బోజనాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నేడే ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఎన్నికలు

విశాలాంధ్ర-శింగనమల: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం శింగనమల తాలూకా తహసిల్దార్ కార్యాలయంలో ఆ సంఘం ఎన్నికలు ఈనెల 10వ తేదీన నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు గోపికృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు . ఈ మేరకు శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల నిర్వహణ అధికారిగా జిల్లా సహాధ్యక్షులు వేణుగోపాల్ సహాయ ఎన్నికల అధికారిగా జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి కేసీ నాగరాజును నియమించడం జరిగింది. ఈ ఎన్నికలు శింగనమల లోని స్థానిక సబ్ ట్రెజరీ కార్యాలయ ఆవరణములో శనివారం ఉదయము 10 గంటలకు జరుగుతాయని, శింగనమలనియోజకవర్గం వ్యాప్తంగా ఉద్యోగ ఉపాధ్యాయులు ఈ ఎన్నికలలో పాల్గొనాలని కోరుతున్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఎన్నికలు

విశాలాంధ్ర-తాడిపత్రి : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తాడిపత్రి తాలూకా ఆ సంఘ ఎన్నికలు ఈనెల 10వ తేదీన నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు గోపికృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఈ ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ అధికారిగా జిల్లా సహాధ్యక్షులు వేణుగోపాల్, సహాయ ఎన్నికల అధికారిగా జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి కేసీ. నాగరాజును నియమించామన్నారు. ఈ ఎన్నికలు తాడిపత్రిలోని స్థానిక రైతు సేవా కేంద్రం తిప్పారెడ్డిపల్లి, కర్నూలు వెంచర్ నందు ఉదయము 10గంటలకు జరుగునని ఆసక్తిగల ఉద్యోగ ఉపాధ్యాయులు ఈ ఎన్నికలలో పాల్గొనగలరని కోరుతున్నాం.

బ్యాంక్ అధికారులకు సన్మానం

విశాలాంధ్ర-బొమ్మనహాల్: మండలంలోని ఉద్దేహాల్ గ్రామంలో కెనరా బ్యాంకు నుండి అధికారులు కర్ణాటక, తమిళనాడు ప్రాంతాలకు బదిలీ కావడంతో తెలుగుదేశం పార్టీ నాయకులు, రైతులు, బ్యాంకు సిబ్బంది శుక్రవారం ఘనంగా సన్మానించారు. కెనరా బ్యాంక్ మేనేజర్ నరేష్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్ నాగేశ్వరరావు, ఫీల్డ్ ఆఫీసర్ ప్రభాకర్ కర్ణాటకలోని రాణిబెన్నూర్, భద్రావతి, తమిళనాడులోని మదురై ప్రాంతాలకు బదిలీ అయిన నేపథ్యంలో తెలుగు రైతు నియోజకవర్గ అధ్యక్షులు ఎర్రగుంట్ల వెంకటేశులు, మాజీ డైరెక్టర్ నాగరాజు, టిడిపి నాయకులు లేపాక్షి ఘనంగా సన్మానించారు. బ్యాంకులో అందరితో మమేకమై విశేష సేవలందించారని కొనియాడారు. వారు విధి నిర్వహణలో సమర్థంగా పనిచేసి ఖాతాదారుల మన్ననలు పొందారని, ఆయన భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొత్తగా మేనేజర్‌గా బాధ్యతలు తీసుకున్న రామకృష్ణ, రైతులు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం నుండి పడి మహిళ మృతి

విశాలాంధ్ర - అగళి : మండల పరిధిలో నరసంబూది నుంచి మధూ డికి గ్రామానికి ద్విచక్ర వాహనంలో వెళ్లుతూ సిద్ధగంగమ్మ (45) అనే మహిళా కింద పడి మృతి చెందిన ఘటన శుక్రవారం మధ్యాహ్నం చోటుచేసుకొంది. ఏఎస్ఐ శ్రీరాములు అందించిన వివరాలు ఇలా వున్నాయి.ఏఎస్ఐ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి మధూడి గ్రామానికి చెందిన సిద్ధ గంగమ్మ (45)అనే మహిళ నరసంబూది గ్రామానికి చెందిన రైతు ఏసి రంగనాథప్ప తోటలో పూలు కోయడానికి శుక్రవారం కూలికి వెళ్లిందని తోటలో పూలు కోయడం పూర్తయిన తర్వాత రైతు ఏసి రంగనాథప్ప అతని బైక్ మీద తీసుకొస్తుండగా నరసంబూది గ్రామ సమీపం మార్గమధ్యంలో ద్విచక్ర వాహనానికి పిల్లి అడ్డురావడంతో ద్విచక్ర వాహనాన్ని అదుపు చేసే క్రమంలో బ్రేక్ వేయగా వెనుక వైపు కూర్చున్న సిద్ధగంగమ్మ ద్విచక్ర వాహనం నుండి జారి కింద పడి పోవడం తో ముఖానికి బలంగా దెబ్బలు తగలడం తో వెంటనే కర్ణాటక ప్రాంతం శిర ఆసుపత్రికి తీసుకెళ్ళుతుండగా మృతి చెందిందని తెలిపారు. మృతురాలికి భర్త తిప్పన్న గత సంవత్సరం కింద మృతి చెందగా కుమారుడు మంజునాథ్ 10సంవత్సరాల క్రితమే మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. ఈమెకు కుమార్తె కాంచన ను కర్ణాటక ప్రాంతం హులియారు దగ్గర పల్లెటూరుకు గత మూడు సంవత్సరాల క్రితమే వివాహం చేసారని తెలిపారు. ఈమెరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మడకశిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు ఎ ఎస్ఐ శ్రీరాములు తెలిపారు.